విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 26, నవంబర్ 2023

సంక్షేమ హాస్టల్ సమస్యలపై పోరుబాట..

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రాయుడు పిలుపు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సమస్యలపై పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత రాయుడు వెల్లడించారు. శనివారం కళ్యాణదుర్గంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విద్యార్థి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయకరణను మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేర్కొన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులలో విద్యార్థి నాయకులుగా ఉన్నటువంటి భగత్ సింగ్ చరిత్రను విద్యార్థుల పాఠాలు నుంచి తీసివేసి దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి వత్తాసుగా పనిచేసిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. రేషన్ బియ్యం ఇంటి దగ్గరికి ఇస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను మాత్రం మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరం పంపించడం చాలా బాధాకరం అన్నారు తక్షణమే జీవో నెంబర్ 117కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమ్మ ఒడి పేరుతో విద్యార్థులకు ప్రతి సంవత్సరం కూడా కోతలు విధిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పైన పోరుబాటు సాగించాలని పిలుపు నిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందిం చాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, తాలూకా ఉపాధ్యక్షులు వంశి, నవీన్, క్రాంతి ,వరుణ్, సహాయ కార్యదర్శి మధు, శ్రీనివాస్,ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు

ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీ.. అధ్యక్ష కార్యదర్శులుగా శివమూర్తి ,హర్షవర్ధన్ కోశాధికారి నోవా, ఉపాధ్యక్షులు రంజిత్, వంశీ, రజిత్, సహాయ కార్యదర్శి వర్ధన్, అజయ్, మదన్ ,సాయి, కమిటీ సభ్యులుగా పవన్ కళ్యాణ్, కార్తీక్, యశ్వంత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యాడికి : రేపు తాడిపత్రిలో నిర్వహించే సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్వహించ నున్న సాధికార బస్సు యాత్ర దిగ్విజయంగా జరిగేందుకు కార్యకర్తలు, నాయకులను సమాయత్తం చేయాలన్నారు. యాడికి నుండి సోమవారం మధ్యాహ్నం బస్సులు బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు.

అనుమతి లేని తవ్వకాలను అరికట్టండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని కొండల ప్రాంతాలు, పెన్నా నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా మట్టి, ఇసుకను తవ్వి తరలిస్తున్న మాఫియాను అరికట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని భూగర్భ గనుల శాఖ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏజీఎం ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో ఉన్న పెన్నా నది, కొండల నుంచి అక్రమంగా ఇసుక, మట్టిని అధికార పార్టీ నాయకులు అడ్డంగా దోసుకుంటున్నారని, వీటిని పర్యవేక్షించి చర్యలు కోవాల్సిన భూగర్భ గనుల శాఖ, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. అపరాధ రుసుము ప్రభుత్వం వసూలు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకుడు ఉమా గౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు..

క్రికెటర్ అంబటి రాయుడు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురంలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 2023లో చేరిన నూతన విద్యార్థినీ విద్యార్థుల స్వాగతోత్సవం(ప్రభవ) కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథులుగా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట దగ్గర ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వైఎస్సార్సీపీ శింగనమల నియోజకవర్గ యువ నాయకులు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి కళాశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన స్వాగతోత్సవ(ప్రభవ) కార్యక్రమంలో ముందుగా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం కల్పించే వివిధ రకాల సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుని విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉజ్వల భవిష్యత్తుకు సోపానం వేసుకుని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏపీ ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందించారు. క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నేమకల్లు అంజన్నకు విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి వారికి కార్తీక మాసం రెండవ శనివారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. అర్చకులు పూజ కార్యక్రమాలను జరిపించారు. వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారా యణం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి వెండి కవచం అలంకరణ, చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. యంత్రం ఆలయంలో కార్తీక పురాణ శ్రవణం, పల్లకి సేవ, నిర్వహించారు.

ఎస్కేయూ ఇంచార్జి వీసిగా చింత సుధాకర్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఇంచార్జిగా ఉపకులపతి చింత సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థి సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇంచార్జి వీసి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం ప్రగతికి ఐక్యత "గా ఉద్యోగులందరూ చేయూత ఇవ్వాలని కోరారు. పలువురు విద్యార్థి సంఘం నాయకులు విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సమస్యలు, పరిపాలన తదితర సమస్యలపై దృష్టి సారించాలని వినతిపత్రాలను అందజేశారు.

27వ తేదీ నుంచి గజగౌరీ ఉత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: భక్తుల పాలిట కొంగు బంగారం.. గజగౌరీ దేవి ఉత్సవాలను ఏటా కార్తీక మాసం పౌర్ణమి రోజు నుంచి మూడు రోజుల పాటు మహిళలు అత్యంత వైభవంగా జరుపుకొంటారు. ఈ నెల 27వ తేది సోమవారం నుంచి మండలంలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, బొమ్మనహాళ్, శ్రీధర ఘట్ట, కృష్ణాపురం, సింగేపల్లి, బొల్లన గుడ్డం, గోనేహాళ్, తదితర గ్రామాల్లో గజగౌరీదేవి విగ్రహా ప్రతిష్ఠ, రాత్రి నోములు, 28వ తేదిన సాయంత్రం 5 గంటలకు నుంచి గజగౌరీదేవికి ప్రత్యేక చక్కెర హారతులు, ప్రత్యేక పూజలు, 29న తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రథోత్సవం ఊరేగింపు అనంతరం నిమర్జనోత్సవం జరుగు తుంది. అలాగే గోవిందవాడ, కల్హళ గ్రామాల్లో 28వ తేదీ కడ్లే గౌరీ విగ్రహప్రతిష్ఠ, 29న కడ్లే గౌరీదేవికి ప్రత్యేక చక్కర హారతులు, 30న కడ్లే గౌరీదేవి ఊరేగింపు, నిమర్జనోత్సవం జరుగుతున్నట్లు ఆలయ నిర్వాహ కులు తెలిపారు.

29న రాష్ట్రస్థాయి రాతి దూలం లాడుగు పోటీలు.. గజగౌరీ దేవి ఉత్సవాల్లో భాగంగా 29వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు ఉద్దేహాళ్ గ్రామంలో రాష్ట్రస్థాయి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ. 15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.8 వేలు, ఐదో బహుమతి రూ.5 వేలు అందజేస్తామన్నా రని నిర్వాహకులు తెలిపారు. అలాగే హారేసముద్రం గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు తెలిపారు.

సంక్షేమ పథకాల మంజూరుతో ప్రతి ఒక్కరికీ లబ్ధి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాల మంజూరుతో సీఎం జగన్ ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాప్తాడు నుంచి అయ్యవారిపల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు రూ.2.40కోట్లతో నూతనంగా నిర్మించిన బీటీ శనివారం ప్రారంభించారు. అనంతరం అయ్యవారిపల్లి, బుక్కచెర్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమాన్ని చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో 6 వేల ఓట్లు కల్గిన ప్రసన్నాయపల్లి పంచాయతీకి రూ. 75 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. సచివాలయాలను ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికీ అందిస్తున్నారన్నారు. ఇల్లు లేనివారికి స్థలాలు మంజూరు చేసి పట్టాలతో పాటు ఇల్లు కట్టించి ఇస్తున్నామన్నారు. పథకాల వెల్లువలో వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు కొట్టుకుపోవడం ఖాయమైందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మార్చేశామన్నారు. గతంలో పథకాలు కావాలంటే రాజకీయ సిఫారసు ఉండేవని..ప్రస్తుతం వాలంటీర్ల ద్వారా మంజూరు అవుతున్నాయన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, తహశీల్దార్ మునివేలు, ఎంపీడీఓ సాల్మన్, ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, కన్వీనర్ జూటూరు శేఖర్, సర్పంచ్ ఆదినారాయణమ్మ, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, ఎస్సీ, బీసీ సెల్ కన్వీనర్లు నారాయణస్వామి, మరూరు ఆది, ఎంపీటీసీ జోగి సుజాత, నాయకులు ఉషారాణి, రవి, మధుసూదనరెడ్డి, విజయ్, రామచంద్రారెడ్డి, ఆదిరెడ్డి, డీలర్ రవీంద్ర రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, కొండారెడ్డి, గురునాథ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజశేఖర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు..

- ఐసిడిఎస్ పిడి శ్రీదేవి

విశాలాంధ్ర-ఉరవకొండ: నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ తదితర అనేక మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎస్ఎస్ఏ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వరప్రసాద్ రావు తెలిపారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మన అంగనవాడి నాడు- నేడుపై సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని 170 అంగన్వాడీల్లో 510 పనులు గుర్తించామని ఇందులో బెలుగుప్ప మండలంలో 108 కూడేరు 99 ఉరవకొండ 103 వజ్రకరూరు 107 విడపనకల్లు 93 పనులను గుర్తించామన్నారు. ముఖ్యంగా 97 మరుగుదొడ్లు 153 తాగునీటి కొళాయిలు 148 మరమ్మత్తులు 112 పెయింటింగ్ పనులు చేపట్టనున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో 1,031 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, కొళాయి కనెక్షన్లు, పెయింటింగ్, మరమ్మత్తులు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం మన అంగన్వాడి నాడు-నేడు ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఈశ్వరప్ప, రమాదేవి సూపర్వైజర్లు ఫీల్డ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో నారాయణస్వామి కాలనీ లో శనివారం సిపిఐ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం పాల్గొనగా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 50సంవత్సరాలలో రాని కరువు ఈ ఖరీఫ్‌లో రైతులను నట్టేట ముంచిందని కరువు పై ప్రభుత్వం చెప్పినట్టు ఏ సీజన్‌లో నష్టపరిహారం అదే సీజన్‌లో ఇస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి మాటలు నీటి మూటలుగా మారాయి అన్నారు. వేరుశనగ, పత్తి పంట రైతుల నష్టపోయారని వీరు ఎకరాకు 40 వేలకుపైగా పెట్టుబడి పెట్టినష్ట పోగా ప్రభుత్వం మాత్రం హెక్టారుకు కేవలం రూ.17వేలు, ఇతర పంటలకు రూ.10 వేలను పరిహారము చెల్లిస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ నెల 27,28న విజయవాడ కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామాంజనేయులు, చింత రఘు, బోనాల రామ్మూర్తి, నీళ్లూరు రమణ పాల్గొన్నారు.

ఎస్కేయూ ఏడీ బిల్డింగ్ మెట్లు పసుపు నీళ్లతో శుభ్రం ..!

- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి రామకృష్ణారెడ్డి పదవి ముగియడంతో ఎడి బిల్డింగ్ మెట్లను పసుపు నీళ్లతో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, రాష్ట్ర అధ్యక్షుడు వేమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య శుభ్రం చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీరో అడ్మిషన్లు తీసుకొచ్చిన ఘనత మాజీ విసికికి దక్కుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల హక్కులను కాలరాల్చారని , నిరంతర కరువు కాటకాలతో అల్లాడుతున్న కొన్ని కోర్సులలో పరీక్షా ఫీజులను భారీగా పెంచారని, ఇండోర్ స్టేడియం నిర్మాణం ఇంకా పూర్తికాలేదని, వైయస్సార్ ఇండోర్ స్టేడియం నిర్మాణం నామకరణం ఎలా చేపడతారని ప్రశ్నించారు. పాలకమండలి ఆమోదముద్ర వేయకుండానే కొందరు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ చివరి రోజున ఉత్తర్వులు ఇవ్వడం ప్రభుత్వ నిబంధనలను, విశ్వవిద్యాలయ అభివృద్ధిని పాతాళంలో దాచిపెట్టి పరిస్థితి ఉందన్నారు. నూతన వీసి విశ్వవిద్యాలయం ప్రగతిపై దృష్టి సారించి.. విద్యార్థుల జీవిత శిఖరాలు అధిరోంచేందుకు కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు విద్యార్థి సంఘాలు పేర్కొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, డిఏపిసియూ ఆదేశాల మేరకు సత్యసాయి కళాశాలలో శనివారం హెచ్ఐవి నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సరళ దేవి, వైస్ ప్రిసిపల్ పీ పద్మ రిడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది నరేష్ బాబు విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నియంత్రణ మండలి ప్రాజెక్టు వారి ఆదేశాలతో వివిధ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. హెచ్ఐవి ఎలా సోకుతుంది తర్వాత ఎక్కడ మందులు తీసుకోవాలి ఎలా వాడాలి తెల్ల రక్త కణాలు సంఖ్యను ఎలా తెలుసుకోవాలి వైరల్ పరీక్ష ఎక్కడ చేసుకోవాలి అనే విషయాలపైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. తద్వారా హెచ్ఐవి లేని సమాజాన్ని నిర్మించవచ్చని చెప్పారు.

కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలి..

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం కంప్యూటర్ సైన్సు, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక్క రోజు స్టూడెంట్స్ నేషనల్ లెవల్ సింపోయిజం పిక్సెల్ 2కె 23 జాతీయ సదస్సును వీసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలు వారి తోటి విద్యార్థులతో పంచుకొని వాటిని ప్రోడక్ట్ రూపంలో తేవడానికి కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్‌వి. సత్య నారాయణ మాట్లాడుతూ.. బిగ్ డేటా, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్‌పై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఈ.అరుణకాంతి, కన్వీనర్ భారతి, ప్రొ. శివకుమార్, జెస్సికా సరిత, డైరెక్టర్స్ ఈశ్వర రెడ్డి, శోభ బిందు, సురేష్ బాబు, సుబ్బారెడ్డి పి.చెన్నారెడ్డి, మాధవి రాజశేఖర్ పాల్గొన్నారు.

రోడ్లు వేయమంటే.. పక్కదారి పట్టించే మాటలెందుకు..?

-పరిటాల కుటుంబం గురించి మాట్లాడే అర్హత నీకెక్కడిది

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి సునీత ఆగ్రహం

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: రాప్తాడు నియోజకవర్గంలో హత్య కేసుల్లో ఉన్నారో..ఇప్పటికీ కోర్టులకు హాజరుకాకుండా తిరుగుతున్నదెవరో జిల్లా వాసులందరికీ తెలుసని మాజీ మంత్రి పరిటాల సునీత.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత పురం రూరల్ పరిధిలోని పాపంపేటలోని విద్యారణ్య నగర్‌లో 5వరోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ఉమ్మడి మ్యానిఫెస్టోపై ఇంటింటా తిరుగుతూ వివరించారు. కాలనీల్లో రోడ్లు, ఇతర సౌకర్యాలు లేవని మేము మాట్లాడితే.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హత్యలు, కేసుల గురించి మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు నువ్వు రూ.4 కోట్ల సంక్షేమం అందిస్తే రూ.4 లక్షల ఖర్చుతో రోడ్డు వేయించలేవా అని నిలదీశారు. గతుకుల రోడ్లు ఉన్నాయంటూ స్వయంగా ఎమ్మెల్యేనే చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సమస్యల గురించి మాట్లడకుండా పరిటాల కుటుంబాన్ని విమర్శించేందుకే సమయం కేటాయిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో లేని విధంగా రాప్తాడులో సెటిల్మెంట్లు, దందాలు చేస్తున్నారనేది అందరికీ తెలుసని.. మీ దౌర్జన్యాల గురించి మీ పార్టీ నేతలే చెబుతారన్నారు. అలాంటి మీరు మా పాలన గురించి మాట్లాడడం తగదన్నారు. మా వద్దకు ఎవరొచ్చినా.. మంచి గా మాట్లాడతామని.. మీ గెలుపు కోసం కృషి చేసిన వారినే పట్టించుకోకుండా అవమానించే సంస్కృతి మీదన్నారు. నియోజకవర్గంలో ఎవరేం చేశారో.. ప్రజలకు ఎవరు ఎంత మంచి చేశారో వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని హితవు పలికారు.

రైతు సమస్యలు పరిష్కరించకుంటే మంత్రి పర్యటనను అడ్డుకుంటాం

విశాలాంధ్ర-కూడేరు: రైతు సమస్యలను పరిష్కరించకపోతే. ఈనెల 27న మంత్రి ఉషశ్రీ చరణ్ టి అడ్డుకుంటామని సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున అన్నారు. శనివారం సిపిఐ కార్యకర్తల సమావేశం కూడేరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, నియోజకవర్గంలో బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు జీవో నెంబర్ 15 ప్రకారం కాకుండా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు 10 లక్షల వరకు ఇవ్వాలని, పంట వేయని రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, విశాఖ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బలరాయుడు తదితరులు కమ్మూరు శాఖ కార్యదర్శి పాల్గొన్నారు. .

గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం..

విశాలాంధ్ర-యాడికి: గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం పూరించాలని జాతీయ, రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు తెలిపారు. తిరుపతి పట్టణంలో శనివారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు జాతీయ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రంలో పంచాయతీ నిధులు 8660 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించడంపై జరుగుతున్న అన్యాయాలపై చర్చించి ప్రభుత్వంపై ఉద్యమం తీవ్రతరము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు వేలూరు రంగయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

డాక్టర్ నిర్లక్ష్యంతో.. నిండు ప్రాణం బలి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలైంది. గోరంట్ల పట్టణానికి చెందిన మెకానిక్ అంజాద్ కుమార్తె షేక్ జబీనా డెలివరీకి వెళ్ళగా డాక్టర్ పావని సక్రమంగా డెలివరీ చేయక పోవడంతో బాలింత మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన మృతరాలి బంధువులు, కుటుంబ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రి గేటు ఎదుట హిందూపురం - కదిరి ప్రధాన రహదారిపై దాదాపు నాలుగు గంటలకు పైగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.వెంటనే డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు, ఆందోళన కార్యక్రమానికి వైసిపి టిడిపి జనసేన సిపిఐ పార్టీల నాయకులు మద్దతు పలికారు, మెకానిక్ అంజాద్ మూడవ కుమార్తె షేక్ జబీనాకు బెంగళూరుకు వివాహం చేశారు, షేక్ జబీనాకు మూడవ డెలివరీ కావడంతో ఈనెల 16వ తేదీన గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వెళ్ళింది, మధ్యాహ్నం మూడు గంటలకు మగ బిడ్డకు జన్మనిచ్చింది, తల్లికి రక్తం ఎక్కువగా పోతుండడంతో పాటు పరిస్థితి సీరియస్‌గా మారింది. అప్పటికే డెలివరీ కోసం, అయితే సాయంత్రం వరకు తల్లి బిడ్డను అక్కడే ఆసుపత్రిలోనే ఉంచుకొని మళ్లీ రక్తం ఆగకపోవడంతో హిందూపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ కూడా వైద్యులు సక్రమంగా పట్టించుకోకపోవ డంతో వారు మళ్ళీ అనంతపురం వెళ్లాలని చెప్పగా రాత్రి దాదాపు ఒంటిగంట ప్రాంతంలో అంబులెన్స్ వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు, ఉదయం వరకు పెట్టుకున్న వైద్యులు కర్నూలు లేదా బెంగళూరుకు వెళ్లాలని తెలపడంతో వారు చేసేది లేక బెంగళూరు విక్టోరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 22వ తేదీ రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందింది, డాక్టర్ పావని నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై వివిధ రాజకీయ పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని.. వైద్యులు ప్రైవేట్ క్లినిక్‌లపై ఉన్న మక్కువ ప్రభుత్వ ఆసుపత్రిపై చూపడం లేదని, అక్రమంగా 4 వేలు లంచాలు తీసుకుంటూ వైద్య సేవలు అందించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు, దీంతో దాదాపు నాలుగు గంటలు పైగా వైద్యులకు పోలీసులకు బంధువుల నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు డాక్టర్ వినోద్ కుమార్ బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తల్లి మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారని, వెంటనే సంబంధిత డాక్టర్‌పై ప్రభుత్వం చర్య తీసుకోవాలని మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, ఆయన తనయుడు నిమ్మల అంబరీష్‌లు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

ఇది ప్రభుత్వ హత్య ఎమ్మెల్యే బీకే పార్థసారథి.. పేదలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా డెలివరీలకు కూడా లంచాలు తీసుకుంటూ పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని. మండిపడ్డారు. బీకే పార్థసారధి మండిపడ్డారు. ఇది ప్రభుత్వ హత్యగా భావించి బాధ్యత కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జడ్పీక్ ఆప్షన్ డాక్టర్ భాషా, పూలేరు సర్పంచ్ ప్రభాకర్‌రావులు డ్యూటీలో ఉన్న వైద్యులతో చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కార్మిక, రైతు మహా ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : ఏఐటియుసి, ఇతర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పిలుపు మేరకు 27,28న తలపెట్టిన చలో విజయవాడ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని హిందూపురం పట్ట ణంలో శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను టైం స్కేల్, డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ పై ఎక్సైజ్ పన్నులు గణనీయంగా తగ్గించాలని, మత స్వేచ్ఛ, చట్టం ముందు అందరికీ సమానత్వం కల్పించాలని, ఉపాధి హామీ పనులను 200 రోజులు పని కల్పించి రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలని కోరారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి.. పీడీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మండల పరిధిలోని కొత్తకోట పంచాయతీలో జరుగుతున్న పంట కాలువల పూడిక పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరివారు కూలీలతో మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నవా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో ప్రతి కుటుంబానికి 150 రోజులు ఉపాధి పనులు వచ్చే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఎవ్వరూ కూడా వలసలు పోవాల్సిన అవసరం లేదని వారు సూచించారు. అంతేకాకుండా దినసరి కూలీ కూడా రూ.272 వచ్చే విధంగా పని చేసుకోవాలని తెలిపారు. తద్వారా కూలీలకు వేతనముతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా పెంపొందుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులకు వివిధ రకాల పండ్ల తోటల పెంపకం కోసం కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. తర్వాత ఉపాధి కూలీలు మాట్లాడుతూ కూలి గిట్టుబాటు అయ్యేలా సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో అనిల్ కుమార్‌రెడ్డి, జేఈ నాగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు శివ, మురళీకృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు.

శునకాలను క్రాసింగ్ చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..

విశాలాంధ్ర,పుట్టపర్తి: శునకాలపై క్రాసింగ్ చేయించి వాటిని హింసిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అనిమల్ క్రైమ్ కంట్రోల్ మేనేజింగ్ కమిటీ జిల్లా అధికారి కార్తికానాయర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంట్లో జర్మన్ షెఫర్డ్ అనే కుక్కను పెంచుకుంటున్నాడని, ఆ కుక్క సంవత్సరానికి ఒకసారి పిల్లలకు జన్మ ఇచ్చేదని, అయితే 2023లో పది కుక్క పిల్లలకు జన్మనిచ్చిందన్నారు. కాగా సదరు వ్యక్తి సంవత్సరానికి రెండుసార్లు క్రాసింగ్ చేయించి, పిల్లలను అమ్ముకుంటున్నాడన్నాడని తెలిపారు.. మాటిమాటికి కుక్క పిల్లలకు జన్మనిస్తే హింసించినట్లు అవుతుం దన్నారు. కుక్కలను క్రాస్ చేయించాలంటే లైసెన్స్ కలిగి ఉండాలని లేకపోతే అది ఇల్లీగల్ అవుతుందని దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయంపై నాలుగు రోజుల క్రితం పశుసంవర్ధక శాఖ ఏడి జిల్లా అధికారి శుభ దాస్ ఫిర్యాదు చేశామని, వెంటనే ఆ కుక్కను ఆ వ్యక్తి దగ్గర నుంచి తీసుకొచ్చి రక్షించాలని కోరారు.

ఆలయ భూములను కాపాడండి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్..

విశాలాంధ్ర-పుట్టపర్తి: బుక్కపట్నంలో బసవేశ్వర ఆలయ భూములను కాపాడాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ కోరారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ బుక్కపట్నం లో బసవేశ్వర ఆలయ భూములను వైకాపా నాయకుల కన్ను పడిందని ఆ భూముల్లో జెసిబి తో నదువు చేస్తున్నారన్నారు. ఆలయానికి నాలుగు ఎకరాల 10 సెంట్లు భూమిని ఎవరో భక్తులు దానం చేస్తే దానిని వైకాపా నాయకులు కబ్జా చేయ దానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆలయ భూములు కాపాడాలని గ్రామ ప్రజలు ఆలయంలో గారికి వినబత్ర వినతి పత్రం అందజేయడం కూడా జరిగిం దన్నారు. దాదాపు 100 సంవత్సరాల ముందు ఎవరో భక్తులు దానం చేశార న్నారు. ఇప్పుడున్న నాయకులు మాత్రం దానిని కబ్జా చేయడానికి ప్రయత్ని స్తున్నారు. ఆలయ భూములపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కాపాడాలన్నారు. అలా జరగని పక్షంలో సిపిఐ పార్టీ తరఫున పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

అరోమా హెల్త్ కేర్ ఆస్పత్రి ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో డాక్టర్ బొగ్గు సురేష్, డాక్టర్ ప్రభు దాస్ ఆధ్వర్యంలో అరోమా హెల్త్ కేర్ ఆస్పత్రిని శనివారం ప్రారంభించారు. ప్రముఖ వైద్య నిపు ణులచే కంటి పరీక్షలు చెవి, ముక్కు, గొంతు పరీక్షలు, అలాగే దంత పరీక్షలు విభాగాన్ని ప్రారం భించారు. ఆయుర్వేద వైద్యం కూడా అందుబాటులో ఉంటుందని డాక్టర్ బొగ్గు సురేష్ తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప అరోమా వైద్యశాలలోని మందుల షాపు, కంటి అద్దాల విభాగాన్ని ప్రారంభించారు. గోరంట్ల జడ్పిటిసి పాలెం జయరాం నాయక్ కంటి పరీక్షల విభాగాన్ని ప్రారంభించారు. గొంతు, ముక్కు, చెవి విభాగాన్ని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.కేశవరెడ్డి, ఆయుర్వేద వైద్య విభాగాన్ని మైనా స్వామి, సంతోష్ కుమార్, ప్రారంభించారు. డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఖర్చులతో సామాన్య ప్రజలకు సైతం అందుబాటులోకి తెచ్చామన్నారు

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల: వైద్యుల నిర్లక్ష్యంతో గోరంట్ల పట్టణంలోని అంజద్ కుమార్తె షేక్ జబీనా మృతి చెందిన సంఘటనపై బంధువులు కుటుంబ సభ్యులు శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ధర్నాకు దిగారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో మృతికి కారణమైన డాక్టర్ పావనిపై కఠిన చర్యలు తీసుకోవాలని,విధుల నుంచి తప్పించాలని, డెలివరీ కోసం బాధిత కుటుంబంతో రూ.4 వేల లంచం తీసుకున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని, న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ పెనుగొండ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, మండల కార్యదర్శి సుధాకర్, మండల సహాయ కార్యదర్శి సురేష్, బాబు, ఏఐటియూసీ సభ్యులు రామకృష్ణ, మనోహర బాబు, శ్రీనివాసులు, వెంకటేశు, మహేష్, శంకం పాల్గొన్నారు.

అర్ధరాత్రి గుడిసెలోకి దూసుకెళ్లిన కారు..

▸ ఒకరు మృతి ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-అగళి : కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన అగళి మండలానికి ఆనుకొని ఉన్న పీ.బ్యాడిగెర సమీపాన క్యాంతర్ల హట్టి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రిలో హైవే రోడ్డులో స్పీడుగా వెళుతున్న కారు అదుపుతప్పి గుడిసెలోకి వెళ్లి నిద్రిస్తున్న వారిపై దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పి.బ్యాడిగెర గ్రామస్తులు తెలిపిన వివరాలు.. అనంతపురం నుండి బెంగళూరుకు వెళ్లే కారులో భార్యాభర్తలు ఉండగా హైవే రోడ్డులో ఓవర్ స్పీడులో వెళుతూ క్యాంతర్ల హట్టి గ్రామం వద్ద రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో అది గమనించని కారు డ్రైవర్ కారును అదుపు చేయలేక కంటిన్యూగా హైవే రోడ్డే ఉంటుందని భావించి అదే స్పీడ్ తో వెళ్లడంతో కారును కంట్రోల్ చేయలేకపోయాడు. తొలుత కారు విద్యుత్ పోల్ ను ఢీ కొట్టి విద్యుత్ పోల్ విరిగి ఒక మానును ఢీ కొట్టి గుడిసెలోకి దూసుకెళ్లింది. గుడిసె ముందు ఆరు బయట నిద్రిస్తున్న మురళి(22) పై వెళ్లడంతో మురళి అక్కడికక్కడే మృతి చెందాడు. గుడి సే లోపల నిద్రిస్తున్న మృతుని అన్న శ్రీరంగప్ప, మృతుని తండ్రి చంద్రప్పకు కూడా తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు కర్ణాటకలోని సిరా పోలీసులకు సమాచారం చేరవేశారు 108 వాహనంలో తీవ్రంగా గాయపడిన మృతిని అన్న శ్రీరంగప్పను మృతుని తండ్రి చంద్ర పురం తుమకూరు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన కారులో భార్య డాక్టర్ గానూ భర్త ఇంజనీర్‌గా పని చేస్తూ ఉండేవారని స్నేహితుని కారును తీసుకొని బెంగళూ రుకు వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. కేసు నమోదు చేసుకుని కర్ణాటక సిరా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మత్తు పదార్థాలను పూర్తిగా నియంత్రించాలి

-డిఆర్ఓ కొండయ్య

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో మత్తు పదార్థాలను పూర్తిగా నియంత్రించాలని డిఆర్ఓ కొండయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అడిషనల్ ఎస్పీఎన్ విష్ణుతో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై డీఆర్ఓ అధ్యక్షతన, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.డీఆర్ఓ మాట్లాడుతూ ప్రతినెలా నాలుగో శనివారం డ్రగ్స్ నియంత్రణపై కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించిన కమిటీలు చురుకుగా పని చేయాలన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, పాఠ శాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు, వివిధ కర్మాగారాలలో పని చేసే కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చురుకుగా చేపట్టాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలిసినా, వ్యవసాయ భూముల్లో అంతర్ పంటగా వేస్తున్న గంజాయి ఉత్పత్తుల సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలన్నారు. వీటి నిర్మూలన కోసం ఏర్పాటుచేసిన 14500, టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.కార్యక్రమంలో ఇన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్ ఎం.రవికుమార్, అర్బన్ సీఐ కొండారెడ్డి, హర్ష, డిఅండ్‌హెచ్‌వో ఎస్‌వి కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిప్పినాయక్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డీఈఓ మీనాక్షి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కురుబ కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన శ్రీనివాస డిగ్రీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ సెకండ్ ఇయర్ థర్డ్ ఇయర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వెల్కమ్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొని చదువు విశిష్టతను వివరించారు. అనంతరం ముసిరెడ్డి మాట్లాడుతూ ఈ వెల్కమ్ పార్టీ అనేది డిగ్రీ కళాశాల విద్యార్థులందరూ కూడా స్నేహితభావంతో ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, రాగద్వేషాలకు గొడవలకు తావు ఇవ్వరాదని, తల్లిదండ్రులకు అధ్యాపకులకు కళాశాలకు మంచి పేరు వచ్చే విధంగా నడుచుకోవాలని తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జెండర్ ఆధారిత హింస వద్దు ..

విశాలాంధ్ర-నల్లమాడ : జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా శనివారం ఏపీఎం జయంతి ఆధ్వర్యంలో జాతీయ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కస్తూరిభా బాలికల పాఠశాల నుంచి పురువీధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ నాలుగు వారాలుగా రోజు వారీగా గ్రామ స్థాయిలో అన్ని అంశాలపైన సమావేశాలు, మరియు ర్యాలీలు జరపాలని తెలియజేయడం జరిగింది. ర్యాలీలో మహిళలు, పురుషులతో జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు రెడ్డెప్ప, అంజనప్ప, చౌడప్ప ఓబీలు సరళమ్మ, రామాంజులమ్మ. గౌసియా, ఈశ్వరమ్మ, గ్రామ సంఘం సహాయకులు ఏపి మాస్ సిబ్బంది, మహిళలు. సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కులాల ఐక్యతకు అందరూ సహకరించండి

సమస్యల పరిష్కారానికి నడుం కట్టి పోరాడుదాం.. అఖిల భారత చేనేత కుల సంఘాల సమైక్య నేతలు

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కులాల ఐక్యతకు అందరూ సహకరించాలని, చేనేతల సమస్యల పరిష్కారానికి నడుము గట్టి పోరాటాలను ఉధృతం చేస్తామని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఈ. శివప్రసాద్ జాతీయ మహిళా నాయకురాలు జయశ్రీ, జాతీయ కమిటీ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడిపల్లి రాజాలు తెలిపారు. పట్టణంలోని సెమినారాయణా స్వామి దేవాలయంలో శనివారం అఖిల భారత చేనేత కుల సంఘాల సమైక్య ఆధ్వర్యంలో చేనేత కుల సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని(ఆత్మీయ సమావేశం) నిర్వహించారు. తొలుత నాయకులు కదిరి గేటు వద్ద గల చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి బైక్ ర్యాలీ ద్వారా సెమినారాయణా స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. మాజీ మంత్రి నిర్మల కిష్టప్ప, ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్, జాతీయ మహిళా నాయకురాలు జయశ్రీ, జాతీయ కమిటీ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడిపల్లి రాజాతో పాటు పలువురు చేనేత కులాల సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే చేనేత పరిశ్రమ ఎంతో గుర్తింపు ఉందని, అటువంటి చేనేత పరిశ్రమ నేడు వివిధ రాజకీయ పార్టీల వలన కనుమరుగయ్యే అవకాశం ఏర్పడిందని, తిరిగి పునః చేనేత వృత్తిని కాపాడుకునేందుకే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి పుట్టపర్తి అనంతపురంతో పాటు ఇతర జిల్లాల నుండి 21 చేనేత కుల సంఘాల నాయకులు పాల్గొని, విజయవంతం చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తోలుతా తెలియజేశారు. రాజకీయంగా ఎదగాలని పార్టీలకు అతీతంగా చేనేత సంఘాలు ఐక్యమతగా పోరాడినప్పుడే విజయం లభిస్తుందని తెలిపారు. నేడు చేనేత పరిశ్రమను వాటిని నమ్ముకున్న చేనేత కార్మికులను కాపాడవలసిన బాధ్యత చేనేత కుల సంఘాల వారిదేనని గుర్తు చేశారు. అన్ని రంగాలలో చేనేత వర్గం ఉండాలని తెలిపారు. జాతీయ స్థాయిలో చేనేత కుల వర్గాలకు ఏదైనా దాడులు, ఇబ్బందులు గాని ఎదురైతే తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టు చీరల వ్యాపారి సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి గౌరవాధ్యక్షులు పోలా వెంకటరమణ, పోలా ప్రభాకర్, గిరాజు నగేష్, గిర్రాజు శశి, గిరిరాజు నాగరాజు, గడ్డం పార్థసారథి, చంద్రశేఖర్, జక్కా చిన్న సింగరయ్య, గడ్డం పార్థసారథి, గడ్డం శ్రీనివాసులు, రంగన అశ్వత్థ నారాయణ, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శేషయ్య, రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ బిడిగింజల చంద్రమౌళి, రాష్ట్ర దేవాంగ అధ్యక్షులు డీకే నాగరాజు, రాష్ట్ర తొగట వీర క్షత్రియ మహిళా అధ్యక్షురాలు శ్రీలత తోపాటు చింతా శ్రీనివాసులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు జాతీయ స్థాయి గుర్తింపు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ జాతీయ స్థాయి గుర్తింపు రావడం జరిగిందని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. శనివారం మాట్లాడుతూ అక్టోబర్ 13, 14,15వ తేదీలలో న్యూఢిల్లీకి చెందిన ముగ్గురు సభ్యుల కమిటీ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరంలోని రెండు బ్రాంచ్లైన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ ఇంజనీరింగ్ బ్రాంచ్లు (ఎంబీఏ అకరిడియేషన్) జాతీయస్థాయిలో గుర్తింపు రావడం నిజంగా సంతోషించదగ్గ, గర్వించదగ్గ విషయమన్నారు. ఢిల్లీకి చెందిన సభ్యుల కమిటీ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజులు పర్యటిస్తూ కళాశాల ప్రాంగణం, తరగతి గదులు, ల్యాబ్ సౌకర్యం, నియామకాలు, బడ్జెట్ అన్ని కూడా పరిశీలించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో, పూర్వ విద్యార్థులతో కూడా సమావేశాన్ని నిర్వహించి తమ సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేదీన జాతీయస్థాయి గుర్తింపు ఆర్డర్ కాపీ వచ్చిందని తెలిపారు. కళాశాలలోని రెండు బ్రాంచ్ లు కూడా మూడు సంవత్సరముల అక్రిడేషన్ పొందినట్లు ఉత్తర్వులు అందాయని తెలిపారు. అధ్యాపకులు విద్యార్థుల సమిష్టి కృషితోనే ఈ జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందని ప్రిన్సిపాల్ సంతోషంవ్యక్తం చేశారు.

విద్యార్థి మేలుకో-భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ హిందూపూర్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, అధికార ప్రతినిధి దేరంగుల ప్రతాప్, తిరుమలేష్ తెలిపారు. శనివారం వారు గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నాడు లేదు కార్యక్రమంలో పాఠశాలలకు రంగులు వేసి సుమారు 3 వేల కోట్లు స్వాహా చేసిందని ఆరోపించారు. అంతేకాకుండా నిరుద్యోగ విద్యార్థులకు డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మొండిచేయి చూపిందని దుయ్యబట్టారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు పీజీ చదివే విద్యార్థులకు ఫీజు డిపి ప్రెస్ మీట్ ఇచ్చి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులకు బాటలేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, వినోద్, నాగరాజ్, మారుతి, రాజా, అశోక్, అమానుల్లా, బిల్లే రామకృష్ణ, ఆది, చిన్న, రమేష్ తారక్, ముత్యాలు, పవన్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేద్దాం..

విశాలాంధ్ర-ధర్మవరం: సమన్వయంతోనే ప్రతి మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేద్దామని ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి ఎంపీడీవో మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించి మండలాన్ని అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. గ్రామాలలో అధికారులు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన స్థానిక ప్రజాప్రతిని కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా కూలీలతో పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి కొందరు అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

విశాలాంధ్ర-ధర్మవరం: రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కేహెచ్ డిగ్రీ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంయుక్తంగా రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఇడప బత్తిని ప్రసాద్ అధ్యక్షత వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగపు విలువలు ప్రతీ ఒక్కరూ తెలుసు కోవాలని , ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక చట్టాలు చేసినప్పుడు ఆ చట్టాల రద్దుకు శాంతియుతంగా పోరాటం చేయాలన్నారు. పాలకులు చేసే చట్టాలు కూడా రాజ్యాంగ బద్ధమై ఉండాలన్నారు. విద్యార్థులు రాజ్యాంగాన్ని ఒక పవిత్ర గ్రంథంగా చూడాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందన్నారు .భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారు అని తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, అధ్యాపకులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ చదవడం ద్వారా పాలకులను ప్రశ్నించవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భార్గవి ,ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు నాగార్జున, కళాశాల అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 26, నవంబర్ 2023

ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలి..

విశాలాంధ్ర-తాడిపత్రి: జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసి రాబోవు ఎన్నికలలో తమకూటమి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పుట్లూరు రోడ్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్య కర్త సమ్మేళన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, పట్టణాలలో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రజల నుండి అధిక విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని తెలపాలన్నారు. రాష్ట్రంలో మద్యం షాపుల వద్ద ఫోన్ పే లేకుండా నగదు మాత్రమే చెల్లించాలని, ఆ నగదు అంతా జగన్మోహన్ రెడ్డి ఏటీఎం ఖాతాలోకి చేరుతోందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం తన రేషన్ బియ్యంగా పంపిణీ చేస్తూ రాష్ట్ర కోట రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న విషయాలను ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు

పెన్నా హోబిలంలో ముగిసిన ధర్మప్రచార వారోత్సవాలు..

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు, హిందూ ధర్మాన్ని పరిరక్షించడం నైతిక విలువలు పెంపొందించడం కోసం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఈనెల 19న ప్రారంభమైన ధర్మప్రచార వారోత్స వాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. చివరిరోజు అనంతపురం ఇస్కాన్ మందిరం చైర్మన్ శ్రీ దామోదర గౌరాంగా దాస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, దివ్యభవాని ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, అర్చకులు ద్వారకనాథ్, బాలాజీ, గుందురావు, సత్తిస్వామి, రామకృష్ణ రావు, సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ..

విశాలాంధ్ర-తాడిపత్రి : మండలంలోని సద్దెలదిన్నె గ్రామంలో శని వారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య ఆధ్వర్యం లో చలో విజయవాడ కార్యక్రమం వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కరువు రైతులను తక్షణమే ఆదుకోవాలన్నారు. ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇవ్వా లన్నారు. ఈనెల 7వ తేదీన సత్యసాయి జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రైతులు కలవడానికి అనుమతి ఇవ్వలేదన్నారు. జిల్లాలోని 31 మండలాల్లో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి క్షేత్రస్థాయిలో సహాయ చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చెప్పిన వాగ్దానాలు నెరవేర్చి రైతుల ఆత్మహత్యలు ఆపాలని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నారాయణరెడ్డి, రామాంజనేయులు, సురేష్ పాల్గొన్నారు.

కార్మిక రైతు మహా ధర్నాకు కదలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 27 28వ తేదీలో విజయవాడలోని జంఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న కార్మిక రైతు మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటీయూ నాయకులు ఎస్హెచ్ భాష, ఆదినారాయణ, రైతు సంఘం నాయకులు జెవి రమణ, జంగాలపల్లి పెద్దన్న తెలిపారు. శనివారం సిపిఎం కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకంగా వినాశకార కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తోందని దుయ్యబట్టారు. పోరాటాలకు తలొంచి రైతు వ్యతిరేక చట్టా లను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం ఉద్యోగాలు కోల్పోవడం అధిక ధరలు సమస్యలను కార్మికులు ఎదుర్కొం టున్నారన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతామని ప్రకటించడం దారుణం అన్నారు. కావున కార్మిక, రైతు సమస్యల పరిష్కా రానికి మహాధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు.

ఉరవకొండలో బాస్కెట్ బాల్ టోర్నీ ప్రారంభం ..

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉరవకొండ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ బాస్కెట్బాల్ టోర్న మెంట్ నిర్వహించారు. అన్నమయ్య, అనంతపురం జిల్లాల నుండి దాదాపు తొమ్మిది టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను శనివారం అర్బన్ సీఐ తిమ్మాయ ప్రారంభించారు. కార్యక్రమంలో గడే హుతురు హెచ్ఎం షాహిన్, ఉరవకొండ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం భాష, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు ఖలందర్, సిరాజ్, బషీర్, ఎర్రిస్వామి, అశోక్ క్రీడాకారులు పాల్గొన్నారు..

ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి కమ్యూనిటీ భవనంలో ఆర్డిటి వారి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి దాదాపు100 మంది భార్యాభర్తలు హాజరయ్యారు. ఇందులో భాగంగా మహిళలు విద్యార్థినిలు బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి స్త్రీ హింసను నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి కమ్యూనిటీ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి స్త్రీ హింస నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డిటి ట్రాన్స్ఫర్ డైరెక్టర్ నిర్మల్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు స్నేహత మార్గేట్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు గృహహింశాలు స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు లైంగిక వేధింపులు తదితర అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో స్త్రీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మహిళలపై వరకట్న సమస్య ఆడపిల్లలకు రక్షణ లేకపోవడం వలన ఆడపిల్లలు అంటేనే బరువు బాధ్యత మగ పిల్లలు అంటే నీ వంశధారకులు మగ పిల్లలు కర్మకాండలు నిర్వహిస్తేనే స్వర్గానికి పోతామని ఇలాంటి మూఢనమ్మకం వలన మగపిల్లలే కావాలనుకోవడం సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్ష ఉండకూడదని నిజయానికి పురుషుల కంటే స్త్రీలే తక్కువ కాదని నిరూపించారన్నారు.స్త్రీ హింసను అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.గ్రామాల్లో ఆడపిల్లలను బాగా చదివించాలని ఉన్నత చదువుల్లో కూడా ప్రోత్సహించాలని చదువే పిల్లల జీవితాల్లో గొప్ప మార్పు తెస్తుందని ఆయ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ ఓబులేసు మహిళా పోలీసులు లత శ్రీ కుసుమ సీసీలు, తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థిని చితకబాదిన హెడ్మాస్టర్..

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: అనంతపురం పట్టణంలోపొట్టి శ్రీరాములు స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి మహమ్మద్‌ను అల్లరి చేస్తున్నాడని నేపథ్యంతో హెడ్మాస్టర్ చితకబాదాలతో విద్యార్థికి చేతులకు, వీపు భాగంలో వాతలు పడ్డాయి. విషయం తెలిసిన తల్లిదండ్రులు హెడ్మాస్టర్ను నిలదీశారు. విద్యార్థిని గాయపరిచిన హెడ్మాస్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓను ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి సంఘాలు నాయకులు మాట్లాడుతూ... విద్యార్థుల అనురాగాలను ఆప్యాయతలను అందుకొని హెడ్మాస్టర్ చితక బాదుతే పాఠాలు బోధించే విధానాన్ని మానుకోవాలన్నారు.

పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయండి..

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని అయా శాఖ అధికారులను ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి ఆదేశించారు. మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్లో సచివాలయ ఎమినిటీ సెక్రెటరీలు, ప్లానింగ్ సెక్రెటరీలతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో గడపగడపకు మన కార్యక్రమం ద్వారా మంజూరైన పనులు ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి.. వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కానీ వాటిని త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల ఇంటి స్థలాలకు సంబంధించి ఎటువంటి అలసత్వం చూపినా సహించేది లేదని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు పూర్తి అయిన పనుల బిల్లులను ఎంతవరకు రికార్డ్ చేశారో పనుల వారిగా అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లింగ వివక్షత నిర్మూలనే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-ఓడిసీ రూరల్: స్థానిక వడ్డీ వారి పల్లి దగ్గర ఉన్న పల్లవి మండల సమాఖ్య కార్యాలయం నందు జెండర్ క్యాంపెయిన్ నాయి చత్నా 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూఢిల్లీలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపి సెర్ప్ సీఈఓ శ్రీ ఇంతియాజ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, సత్య సాయి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కెఎన్ నర్సయ్య, ఏరియా కోఆర్డినేటర్ పి.రామమోహన్ ఆదేశాల మేరకు ఆన్లైన్ లింక్ ద్వారా మండల సమాఖ్య ఈసీ సభ్యులు, గ్రామ సంఘం సహాయకులు, సిబ్బంది పై కార్యక్రమాన్ని వీడియో ద్వారా వీక్షించారు. జెండర్ ఆధారిత హింసపై జాతీయ కార్యక్రమాలు ఈరోజు నుండి డిసెంబర్ 22వ తేదీ వరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని జిల్లాల్లో లింగ వివక్షత, బాల్య వివాహాలు, మహిళలు, బాలికలు అమ్మాయిల సమస్యలు ఉన్నత చదువులపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

మహిళల వేధింపులకు అడ్డుకట్ట వేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మహిళలు గృహహింసకు గురికాకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఓ జయచంద్ర, ఆర్డిటిఏ టి ఎల్ సుధాకర్ తెలిపారు. అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని ఆర్‌డీటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల నుండి వచ్చిన మహిళలు ఆర్‌డీటీ అధికారులు విద్యార్థులు కలిసి..ఆర్‌డీటీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్లే కార్డులు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలు అనేక రకాలుగా హింస లకు గురవుతున్నారని, వాటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వరకట్నం వేధింపులు అత్యాచారాలకు అనేకమంది గురవుతున్నారు అన్నారు. ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవా లని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, స్పోర్ట్స్ మేనేజర్ శ్రీదేవి, ఎస్ఏటి నాయకులు వనిత, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యాత్ర జిల్లా కన్వీనర్‌గా మేడుకుర్తి హరి

విశాలాంధ్ర-హిందూపురం : భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరిని కేంద్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిన్ భారత్ యాత్ర జిల్లా కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా యువ మోర్చా మిత్రులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నరేష్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు యర్ర మంచి మారుతి, జిల్లా కార్యదర్శి సునీల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు టిఎన్ మణికంత, ఉపాధ్యక్షులు గణేష్, ఆనంద్, రవి, మధు, వినయ్, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ..

విశాలాంధ్ర-పెనుకొండ : పరిగి మండలం బోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతుడు అరోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.28 వేల చెక్కును శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అంద జేశారు. కార్యక్రమంలో స్థానిక, పరిగి మండల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన వెలిగొండ నరసింహులను శనివారం స్థానిక ఎంపీపీ కార్యాల యంలో కౌకుంట్ల గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు వసంతమ్మ, డప్పు కళాకారులు హనుమంతు, హనుమంతు రాయుడు, వైఎస్ఆర్‌సీపీ మండల నాయకులు భీమేష్, ఆంజనేయులు, తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల అగాపే అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించి నట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. యాడికి గ్రామ నివాసి ఎలిగండ్ల సూర్యనారాయణ నూతనంగా ఇల్లు నిర్మించి గృహ ప్రవేశం చేసిన సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు బత్తుల ప్రసాద్ ఎలిగండ్ల సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎలిగండ్ల సూర్యనారాయణ భార్య లక్ష్మీదేవి, కుమారులు విశ్వనాథ్, చౌడయ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ నాయకురాలు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఏళాంజి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆలివేలు రాధా కృష్ణ సతీమణి టీడీపీ సీనియర్ నాయ కురాలు సావిత్రమ్మ (67) అనారోగ్యంతో శుక్ర వారం మృతి చెందింది. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సావిత్రమ్మ మృతి చెందడం దురదృష్టకరం అని కాలవ శ్రీనివాసులు అన్నారు. బొమ్మనహాల్, డిహీరేహాళ్ రాయదుర్గం పట్టణ టీడీపీ కన్వీనర్లు బలరాం రెడ్డి, హనుమంత రెడ్డి, పసుపులేటి రాజు, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున నివాళులర్పించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-నార్పల : నార్పల మండల కేంద్రం క్రాసింగ్ సమీపం లోని దివ్యాంగుల కాలనీకి తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ కాలనీ వాసులు శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ దివ్యాంగుల కాలనీలో తాగునీటి సమస్యను అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. గత కొద్ది రోజుల్లో తాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం - నార్పల రహదారిపై కాలనీవాసులతో కలసి రోడ్డుపై ధర్నా చేపట్టారు. అధికారులు వెంటనే స్పందించి దివ్యాంగ కాలనీకి తాగునీటి సమస్య తీర్చాలని లేని పక్షాన పెద్దఎత్తున పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయ కులు సుధాకర్, నాగరాజు, గోపాల్ సిపిఎం నాయకులు చంద్రమౌళి అమీరు, రైతు సంఘం నాయకులు జోసెఫ్, సంజీవరాయుడు పాల్గొన్నారు.

కేశవరెడ్డికి ఘన సన్మానం..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: బి.కే.ఎం.యు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అనంతపురం జిల్లా వ్య.కా.సం ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డిని శనివారం కళ్యాణదుర్గం వ్య.కా.స ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో జరిగిన కార్యక్ర మంలో కేశవరెడ్డి సేవలను గుర్తుచేస్తూ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనందుకు అభినందనలుప్ తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మి కుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు సలహాలు సూచనలు బి కే ఎం యు తరపున ఇవ్వడానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు కేశవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్య.కా.సం జిల్లా నాయ కులు తిరుపాల్, నియోజకవర్గ నాయకులు శివ లింగప్ప, రాజ్ కుమార్, రవి, కృష్ణమూర్తి, రామన్న, ఆంజినేయులు, నాగ మణి పాల్గొన్నారు.

హింసను ఎదుర్కోవాలంటే.. మహిళ పోరాడాల్సిందే..!

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మహిళలు, బాలికలపై జరిగే దాడులు, హింసపై మహిళ లు పోరాడాల్సిందే అని ఆర్డీటి ప్రతి ఒక్కరిలోనూ అవగాహనను కల్పించడం చాలా అవసరం అని ఆర్డీటి అనంతపురం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన బొమ్మనహాల్ లోని అంబేద్కర్ కాలనీలో ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సమాజంలో ప్రతి వ్యక్తి స్త్రీలను గౌరవించాలన్నారు. స్త్రీ లేనిదే సమాజ స్థాపన ఉండదన్నారు. స్త్రీ తోనే ప్రతి కుటుంబంలో వెలుగులుం టాయన్నారు ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని పిలుపు నిచ్చారు. స్త్రీ హింస, బాల్య వివాహాలు అరికట్టేందుకు ఎస్ఎటీ బృందం పనిచేస్తుంది అని తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీటి ఏటిఎల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీని అధికారంలోకి తెద్దాం ..

విశాలాంధ్ర-ఆత్మకూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించి వైసీపీని ఇంటికి సాగనంపుదామని మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం పంపనూరు తాండా, వడ్డిపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, టీఎన్ఎస్ఎఫ్ బండి పరశురాం, క్లస్టర్ ఇంచార్జులు వెంకటనారాయణ, కృష్ణమోహన చౌదరి, వేణుగోపాలరెడ్డి, కృష్ణ గోపాల్ చౌదరి, బొమ్మ య్య, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి అంకె ఆనంద్ పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి..

విశాలాంధ్ర-బుక్కపట్నం: క్రీడాకారులు క్రీడలతో పాటు చదలలో రాణించా లని సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మక్బూల్ హుస్సేన్, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్ తెలిపారు. ఎస్కే యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ ఎట్ గ్రూప్ నందు వాలీబాల్ పోటీలలో ఫైనల్స్ నందు విజేతగా ప్రభుత్వ డిగ్రీ జట్టుకు శనివారం మండల కేంద్రంలో అభినం దన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులలో రాణించి తాము చదువుకున్న పాఠశాలలకు కాలేజీలకు గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు కెంపరాజు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, క్రీడ సామగ్రిని పంపిణీ చేశారు. క్రీడాకా రులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పిడి వినయ్ కుమార్, అధ్యాప కులు వెంకటేశ్వర ప్రసాద్, ఓబులేసు దస్తగిరి పాల్గొన్నారు.